## స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించండి - కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు ఆగస్టు 07, ప్రభాతవార్త :** 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ జి సృజన అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం అనంతరం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ జి.సృజన, అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల నిర్వహణకు చేయవలసిన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 15న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ రకాల శకటాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా అందంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా ఛాయ చిత్ర ప్రదర్శను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. స్వాతంత్రదినోత్సవ వేడుకల్లో ప్రభుత్వానికి ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ఇచ్చే ప్రశంస పత్రాలను ఆయా శాఖల అధికారులు ఉత్తమ సేవలందించిన సిబ్బందిని మాత్రమే సిఫారసు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశంసా పత్రాలకు సంబంధించి సిబ్బంది యొక్క పేర్లను ఈనెల 12వ తేదిలోపు, ఛాయ చిత్ర ప్రదర్శన, శకటాలు వివరాలను ఈ రోజు సాయంత్రంలోపు జిల్లా రెవిన్యూ అధికారికి అందజేయాలన్నారు.

కర్నూలు | నంద్యాల
వార్త
8 ఆగస్టు , 2023 మంగళవారం పేజీలు 4

# జనం నెత్తిన అదనపు విద్యుత్ చార్జీలు..!

- షాక్ కొడుతున్న విద్యుత్ బిల్లులు..
- ఇప్పటికే ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంపు..
- పెరుగుతున్న చార్జీలతో సతమతమవుతున్న వినియోగదారులు..
- తేరుకోలేక పోతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు..



జనం నెత్తిన అదనపు లోడు భారాన్ని మోపుతుండడంతో పాటు విద్యుత్ చార్జీలను పెంచుతుండడంతో ఇంటికి వచ్చిన విద్యుత్ బిల్లు తీసుకుంటునే షాక్ కొడుతోంది.. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండడంతో ప్రభుత్వం ఏదో రూపకంగా విద్యుత్ చార్జీలను పెంచి జనం నెత్తిన రుద్దుతోంది.. దీంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు విలవిలలాడుతున్నాయి.. విద్యుత్ చార్జీల పెంపు రాష్ట్రంలో నిరంతర ప్రక్రియగా మారుతుందని చెప్పవచ్చు.. అసలు విద్యుత్ బిల్లులు పెరగడం ఎందుకు పెరుగుతున్నాయో కూడా విద్యుత్ శాఖాధికారులు సమాధానం ఇచ్చే పరిస్థితుల్లో లేరు.. ముఖ్యంగా ఇప్పటికే ఏడు సార్లు విద్యుత్ చార్జీలుపెంచిన ప్రభుత్వం మరోసారి పెంచేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు..




| | | |
|---|---|---|
| SOLAR UNITS | | |
| NET UNITS : | | 139.0 |
| RECORDED M.D : | 1.0 | MF :1 |
| MIN/ENERGY CHRGS | | 501.00 |
| FIXED CHARGES | | 10.00 |
| CUSTOMER CHARGES | | 50.00 |
| ELECTRICITY DUTY | | 8.34 |
| FPPCA(2021_07) | | 95.51 |
| FPPCA(2023_06) | | 38.00 |
| INTEREST ON ED | | 0.00 |
| SURCHARGE | | 0.00 |
| OTHER CHARGES | | 0.00 |
| ADJUSTMENTS | | 0.00 |
| TrueUp Charges(13/36) | | 39.88 |
| AP GOVT SUBSIDY | | 0.00 |
| Loss/Gain (+ / - ) | | 0.27 |
| BILL AMT | | Rs.743.00 |
| ARREARS | | 0.00 |

**కోసిగి, ఆగస్టు 7, ప్రభాతవార్త** గత ఏప్రిల్ నెలలో సామాన్య కుటుంబానికి రూ.600లు వచ్చిన విద్యుత్ బిల్లు, జూన్ నెలలో అది కాస్తా రూ.850లు, జూలై నెలలో రూ.900 ప్రస్తుతం ఆగస్టు నెలకు సంబందించి వచ్చిన బిల్లును చూస్తే షాక్ కొట్టి పడిపోయే పరిస్థితి ఏర్పడింది.. దీంతో విద్యుత్ వినియోగదారులు తట్టుకోలేకపోతున్నారు.. వాస్తవంగా విద్యుత్ చార్జీలు రెండు రకాలుగా పెంచేందుకు అవకాశం ఉంది.. ఉదాహరణకు ఎఫ్‌పీపీసీఏ చార్జీలు అనగా (ఫ్యూయేల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్) గతంలో ఒక రూపంలో వసూలు చేస్తుండగా ఇప్పుడు రెండు రకాలుగా ఈ చార్జీలు పెంచారు.. 2021-2022 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్‌పీపీసీఏ పేరుతో సర్దుబాటు చార్జీల అంటూ విద్యుత్ బిల్లుల్లో ప్రత్యేక కాలం చూపించి వసూలు చేసారు.. ప్రస్తుతం ఎఫ్‌పీపీసీఏ-2 పేరిట 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇందన సర్దుబాటు అంటూ మరోసారి వడ్డన చేస్తున్నారు.. దీనిని బట్టి చూస్తే ప్రతి నెల ఏదో ఒక పేరుతో ప్రభుత్వం పలు రకాల కారణాలు వెతుక్కుంటూ విద్యుత్ బిల్లులు పెంచడంతో సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు.. కొత్తకొత్త అదనపు సాకులు చూపి వినియోగ దారుల జేబులు ఖాళీ చేయడమే డిస్కంలు పనిగా పెట్టుకున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. విద్యుత్ చార్జీలు పెంచలే దంటూనే ఏపీ ఎస్‌పీడీసీఎల్ దొడ్డిదారిన అదనపు వసూళ్లకు పాల్పడుతుందని యూనియట్ చార్జీలు వివిధ రకాలుగా అదనపు వడ్డింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది.. ఏదైన కొత్తగా విద్యుత్ బిల్లు లైన్లు వేసినప్పుడు గానీ, ఫిక్స్‌డ్ చార్జీల పేరుతో అదనపు చార్జీలు చేయడం ఒక్కసారి పెంచిన అవసరాన్ని బట్టి విద్యుత్ చార్జీలు పెంచినా ఈ చార్జీలను సంవత్సరాలు కొన సాగించడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అదనపు లోడ్ వినియోగం పేరుతో ఒక్కో సర్వీసుపై రూ.5 వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేసేందుకు నోటీసులు జారీ చేస్తున్నారు.. మరోవైపు ఎలక్ట్రిసిటి డ్యూటి కింద రాష్ట్ర ప్రభుత్వం యూనిట్‌కు ఇంత అంటూ అదనపు చార్జీలను వసూలు చేస్తోంది.. గృహ వినియోగదారులు యూనిట్‌కు పైసలు కింద లెక్కకడితే పరిశ్రమలకు రూపాయిలుగా వసూలు చేసి అదనపు చార్జీలు వేస్తున్నారు.. కొంత మంది వినియోగదారులు కుటుంబ సభ్యులు లేకుండా కేవలం ఇద్దరున్న సర్వీసులకు కూడా నెలవారీ బిల్లులు రూ.600 నుండి 800 వరకు వస్తోంది.. వీరికి సైతం ఓవర్ లోడ్ కింద అదనపు చార్జీలను పెంచుతున్నారు.. విద్యుత్ చార్జీలు పెంచేందుకు ప్రణాళికలు లేకుండానే ఇష్టారాజ్యంగా అదనపు చార్జీలను పెంచడం అలవాటైందని ప్రజలు తెలుపుతున్నారు.. దీనికి తోడు ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ట్రూఅప్ చార్జీలతో పాటు రెండు రకాలుగా ఎఫ్‌పీపీసీఏ లాంటి ఇతర చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల నడ్డి విరుస్తుందనడంలో ఏలాంటి సందేహం లేదని చెప్పవచ్చు. ఇప్పటికే ఏడు పర్యాయాలు చార్జీలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పెరుగుతున్నాయన్న వార్తలు వస్తుండడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు.. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ రకాల సర్వీసులు గురించి తెలుసుకుంటే.. గృహ వినియోగ సర్వీసులు సుమారు 10 లక్షలు ఉండగా, వాణిజ్యానికి సంబంధించి లక్షన్నర, కుటీర పరిశ్రమలు 25, సాధారణ పరిశ్రమలు 1500ల సర్విసులు ఉన్నట్లు తెలుస్తోంది.. అంతేకాక జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ సర్వీసులు రెండు లక్షలు కాగా, తాగునీరు, వీదిదీపాలకు సంబంధించి పదివేలు సర్విసులు ఉన్నట్లు సమాచారం..ఇక ప్రార్ధనా మందిరాలు పదివేలు సర్విసులు ఉండగా హెడ్‌డి కనెక్షన్లు 800 వరకు ఉన్నట్లు పక్క సమాచారం.. మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా మొత్తం సర్విసులు అదనపు చార్జీలతో కోట్లాది రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నా మరోసారి విద్యుత్ చార్జీలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావడం ప్రజలు చేసుకున్న ఖర్మ అని విద్యుత్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుపై దృష్టి సారించి చార్జీలను అదుపులో ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది..



## గార్గేయపురంలో వజ్రాల వేట..!

**కర్నూలు రూరల్,ఆగస్టు 7,ప్రభాతవార్త** మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో సర్వేనంబర్ 750,751భూమిలో దర్గా ఎదురుగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డంప్ యార్డ్‌కు పోయే ప్రధాన దారిలో పొలాల్లో కొన్ని నెలల నుండి వజ్రాల వేట కొనసాగు తుంది. నగర సమీపం అయినందున బుధవార పేట,వికర్ సెక్షన్ కాలనీ,ఎన్‌టిఆర్ బిల్డింగ్స్, జొహరా పురం తదితర సమీప ప్రాంతాల్లో ఉన్న ప్రజలు వజ్రాల వేట జరుపుతున్నారు. వజ్రాల వేటలో ఎంతోమంది ప్రజలు ఇక్కడ ఉండడం,బండరాళ్లను తవ్వితీస్తూ నిత్యం వారి అదృష్టం పరీక్షించుకుంటున్నారు.





## అర్జీలను అలసత్వం లేకుండా పరిష్కరించండి

- కలెక్టర్ డా.సృజన



**కర్నూలు ఆగస్టు 07, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలన్నారు. రీఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ లను సకాలంలో పరిష్కరించే అంశం పై దృష్టి సారించి గ్రీవెన్స్ లను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## విచారణ జరిపి న్యాయం చేస్తాం..!

: జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్



**కర్నూలు ఆగస్టు 07, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

పొలం అమ్ముతామని చెప్పి కొందరు వ్యక్తులు డబ్బులు తీసుకొని మోసం చేశారని కల్లూరు, చింతలముని నగర్ కు చెందిన శ్రీహరి ఫిర్యాదు చేశారు... నా కుమారుడి పెళ్ళి కొరకు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నాము. అయితే డబ్బులు కట్టిన తర్వాత బంగారం తిరిగి ఇవ్వకుండా బ్యాంకు వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఓర్వకల్లు కు చెందిన నూర్ అహమ్మద్ ఫిర్యాదు చేశారు.... పెద్ద కుమారుడు , కోడలు కలిసి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులైన మమ్మల్ని ఇంటి నుండి వెళ్ళగొట్టాలని వేధింపులకు గురి చేస్తున్నారని కర్నూలు, చిదంబరావు వీధికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు..

స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ యుగంధర్ బాబు , లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం స్పందనకు విశేషస్పందన

- ఫిర్యాదులు సంతృప్తిచెందేస్థాయిలో పరిష్కరించాలి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఆగస్టు 7, ప్రభాతవార్తః** జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తిచెందేస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీ హాల్‌లో ప్రజాఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో కలెక్టరు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రం ద్వారా స్వీకరించిన ఫిర్యాదలను పరిష్కరించి మళ్లి పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. జగనన్నకు చెబుదాం అడిట్‌లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించి పరిశీలించాలన్నారు. అదేవిధంగా గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన పనులు పూర్తిచేయడంతో పాటు ఇంకా ప్రారంభించని పనులు గ్రేడింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు నందికోట్కూరు మండలం బ్రహ్మణ కోట్కూరు గ్రామానికి చెందిన రాణేమ్మ గత పదిసంవత్సరాల నుండి సర్వేనం.345/ఏ2లో 1.50 ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని కానీ ఇంతవరకు ఆ భూమికి డి పట్టా ఇవ్వలేదని సంబంధిత భూమిని నా పేరుమీద డి పట్టా ఇచ్చి మమ్ములను అదుకోవాలని కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్నారు. కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామంలోని ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్డ్ భూముల్లో 32 మంది రైతులు గత 20 సంవత్సరాల నుండి భూములు సాగుచేసుకుంటున్నామని మాకు డి పట్టాలు, పాస్ పుస్తకాలు ఇవ్వాలని కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో 218 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరకు ఆర్జీలు సమర్పించారు. ఈసమస్యలన్ని విథిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు అదేశాలు జారీచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వైసిపి పార్టీకి రాజీనామా..కౌన్సిల్ పదవికి కాదు..!

- రమేష్ యాదవ్

**ఆదోని,ఆగస్టు 7,ప్రభాతవార్త** రాష్ట్రంలో మా వైసిపి పార్టీ బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు అన్యాయం చేసిందని టిటిడి చైర్మన్ పదవి బిసిలకు కేటాయిస్తానని హామీ ఇచ్చిన మా సిఎం జగన్ రెడ్లకు కేటాయించారని అందుకే బిసి కులంలో పుట్టిన నేను వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రజలు గెలిపించిన కౌన్సిల్ పదవికి కాదని రమేష్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆదోనిలో శ్రీకృష్ణ దేవాలయం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రమేష్‌యాదవ్ మాట్లాడుతూ టిటిడి చైర్మన్ బిసిలకు కేటాయిస్తానని మాటిచ్చిన జగన్ భూమనకు కేటాయించారని ఇన్నాళ్ళ జంగా కృష్ణమూర్తికి ఇస్తామని చెబుతూ మాట తప్పారన్నారు. తిరుపతి వెంకన్న తొలి దర్శనం యాదవులకు దేవదేవుడు కల్పించారని కానీ మా జగన్ టిటిడి చైర్మన్ పదవి ఇవ్వడానికి జంకుతున్నారన్నారు. గతంలో తెదేపా హయాంలో టిటిడి చైర్మన్‌గా పుట్టా సుధాకర్ యాదవ్‌కు కేటాయించారని అలాగే ఇటీవల ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్కటి కూడా కురువ, యాదవులకు కేటాయింలేదన్నారు. తెదేపా బిసిలకు పార్టీ జిల్లా అధ్యక్ష, పదవులు కర్నూలు, నంద్యాల కేటాయిస్తే వైసిపి ఒక్కరితోనే సరిపెట్టిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సలహాదారుల్లో అందరు రెడ్లేనని ఒక్క బిసి,ఎస్‌సి కూడా సలహాదారుడిగా పనికిరారా అని ప్రశ్నించారు. ఇటీవల మంత్రి కారుమూరి వైఎస్ జగన్ ఇంట్లో అందరూ యాదవులు పనిచేస్తున్నారని అన్నారు. యాదవులు పని చేయడానికే కాదు చైర్మన్ పదవులకు కూడా అర్హులని గుర్తించాలన్నారు. ఇక రాష్ట్రంలో బిసిలు సత్తా చాటి ఇరు పార్టీలకు బుద్ధి చెబుతాం అని టిటిడి చైర్మన్ పదవి యాదవులకు ఇచ్చేవరకు పోరాడుతామన్నారు. ఇదిలావుండగా పాత్రికేయులు అడిగిన కొన్ని ప్రశ్నలు. వైకాపా పార్టీలో మీ క్యాడ్ ఏంటి..?మీరు రాజీనామా చేస్తే వైకాపాకు ఏమైనా నష్టం జరుగుతుందా..?మీరు కులం కోసం వైకాపా పార్టీకి రాజీనామా చేస్తున్నారా..? రాజకీయంగా మరింత ఎదగడానికి కులాన్ని అడ్డుపెడుతున్నారా..? నాలుగున్నరేళ్లు లేవని గళం ఇప్పుడెందుకు లేస్తుంది..? మీ వార్డులో వైకాపాలో ఇంతవరకు ఏం పనులు జరిపించారని మీడియా ప్రశ్నలు అడుగగా రమేష్ యాదవ్ సమాధానమిస్తూ నేను సామాన్య కార్యకర్తను నా భార్య కౌన్సిలర్ పదవిని నేను ఎలా రాజీనామా చేయమంటాను ఆ విషయం ఆమె వ్యక్తిగతం,మా వార్డులో వైసిపి ప్రభుత్వంలో ఒక్కపని కూడా జరగలేదు,నాకు మున్సిపల్ చైర్మన్ పోస్ట్ ఇస్తామని నమ్మించి మోసం చేశారు,రాజకీయ నిర్ణయంపై త్వరలో చెబుతానని తెలిపారు. ప్రాంతీయ పార్టీ నుండి ఎమ్మెల్యే సీటు ఆవిస్తున్నారని తెలిసింది అందుకే ఇప్పుడు ఇలా యాదవ సంఘం,ఐక్యమత్యం,ఉద్యమం అంటూ మాట్లాడుతున్నారుగా అంత అన్యాయం మీకు జరిగి ఉంటే రాష్ట్ర యాదవ సంఘంలో సభ్యులుగా ఉన్న మీరు,వైకాపా కౌన్సిలర్‌గా గెలిచిన మీ భార్యను ఆదోని నుండి మీ ఇంటి నుండే వైకాపా కౌన్సిల్ పదవికి రాజీనామా చేస్తే,చేయిస్తే ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్నచందంగా అప్పుడు రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘంలో పదవులు పొందిన వారు మీ వర్గానికి జరిగిన అన్యాయం మీ ద్వారా తెలుసుకుని కౌన్సిల్ పదవి తృణప్రాయంగా వదిలేసారని ఉద్యమం తారాస్థాయికి చేరుకుంటుంది కదా అని వార్త పత్రిక ప్రశ్నలు సంధించగా..నా వరకు నేను వైకాపాకు రాజీనామా చేశాను,నా భార్య కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయరు..ఆ విషయం ఆమె వ్యక్తిగతం ఇంతటితో వదిలేయండి నా యాదవుల కోసం ఎంతవరకైనా పోరాటానికి నిలబడతానని మాటదాటవేసి ముగించేశారు..! ఈ సమావేశంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఉసేనప్ప,యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## చట్టపరిధిలో న్యాయం చేస్తాం..!


- పోలీస్ స్పందనకు 110 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, ఆగస్టు 7, ప్రభాతవార్తః** పోలీస్ స్పందనకు వచ్చే ఫిర్యాదులు చట్టపరిధిలోని న్యాయం జరిగేలా చేస్తామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్‌కేంద్రమైన నంద్యాలలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఏఎస్పీ వెంకటరాముడు, ఎస్‌బి డిఎస్పీ సంతోష్‌తో కలిసి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వారి వారి సమస్యలపై ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. విన్న ఆయన సమస్యలపై తక్షణ పరిష్కారం చూపుతామని తెలిపారు. స్పందన పట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను అదేశించారు. ఎక్కువగా సివిల్ తగాదాలు, అన్నదమ్ముల అస్తిపంపకాలు, మనస్పర్థల, అత్తారింటి వేధింపులు మొదలైన ఫిర్యాదులు ఉన్నాయి. సోమవారం స్పందనకు వచ్చిన ఫిర్యాదులు కొన్ని...నాకు చీనిపండ్ల తోట పక్కన కంకర మిషన్ ఉండడం వల్ల మిషన్ నుంచి వచ్చే దుమ్ముధూళి నా పంటపై పడి నష్టం వాటిల్లుతుందని వారికి నేను చెప్పగా వారు కొంత నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇప్పుడు నష్టపరిహారం ఇవ్వమని ఏమి చేసుకుంటామో చేసుకోపో అని బెదిరిస్తున్నారు. పెద్దకందుకూరు గ్రామానికి టి శివరామిరెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. గొల్లదుర్తి గ్రామానికి చెందిన రామనాద్‌రెడ్డికి రూ.4 లక్షలు విలువచేసే లారీ టైర్లు ఇచ్చాను అతను పదిరోజుల్లో డబ్బులు ఇస్తానని చెక్కుఇచ్చారు. కానీ చెక్కు ఇచ్చిన అకౌంట్‌లో డబ్బులు లేవు న్యాయం చేయండి అని కొప్పుల వెంకటశివారెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నాకు అల్వకొండ గ్రామ పంచాయితీలో సొంత ఇల్లు ఉంది నా ఇంటిపై నేను మరొక్క రూం వేసుకోనుచుండగా గ్రామంలోని కొందరు వ్యక్తులు అడ్డుతగులుతున్నారు నాకు న్యాయం చేయాలని అల్వకొండ గ్రామానికి వుశేన్‌బీ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నాకు శిరివెళ్ల గ్రామానికి చెందిన వి బాలమద్దిలేటితో 2001లో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్నం కింద మా నాన్న ఇంటిని ఇద్దరి పేరుమీద రిజిస్ట్రేషన్‌చేయించారు. కొన్ని కారణాల వల్ల కోర్టు నుండి విడాకులు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నా కూతురు పెళ్లి నిమిత్తం ఆ ఇంటి ఇవ్వమని అడగ్గా నా భర్త అత్తమామలు ఇవ్వకుండా గొడవ చేస్తున్నారని న్యాయం చేయండి అంటూ శిరివెళ్ళకు చెందిన అపర్ణ ఎస్పీ ముందు వాపోయారు. ఈకార్యక్రమంలో తాలూక అర్బన్ పిఎస్ ఇన్‌స్పెక్టర్ దస్తగిరి బాబు, ఎస్ఐ సూర్యమౌలి పాల్గొన్నారు.



**మహిళలను కించపరిచే విధంగా వ్యవహరిస్తే చర్యలు:** మహిళలను గౌరవించాలి. అలా కాకుండా కించపరిచేవిధంగా హేలనగా అపహాస్యంగా మాట్లాడినా, అసభ్యకరంగా వ్యవహారించినా అట్టివారికి జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు.

## వచ్చారు వెళ్లారు - బాదితులకు అందని సహాయం



**నంద్యాల విద్య,అగస్టు 7,ప్రభాతవార్త :** కూరగాయల మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదాను చూడటానికి అదికార పార్టి నాయకులు జిల్లా కలెక్టరు వచ్చారు వెళ్లారు కాని నేట్కిఇ బాదితులకు సహాయం అందలేదని మాజీ యంయల్‌ఎ భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారము ఉదయం నంద్యాల కూరగాల మార్కెట్‌ను అయన పరిశీలించి బాదితులను ఓదార్చారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ అగ్నిప్రమాదము జరుగడము చాలా బాదాకరము ఈ ప్రమాదములో పండ్ల వ్యాపారులు సర్వం కోల్పోయారన్నారు. వీరిని అదుకోవాల్సిన అదికార పార్టినాయుడు, జిల్లా సర్వోన్నత అదికారి ఇక్కడకు వచ్చారు తిరిగి వెల్లారు కాని వారికి ఎలాంటి న్యాయం జరుగ లేదన్నారు.వీరితో నెల నెల బాడుగలు అలాగే పన్నులు వసూలు చేస్తున్నారు. కాని సరి అయిన సౌకర్యాలు కల్పించడము లేదని అరోపించారు.ఈ ప్రమాదములు లక్షల్లో అస్తి నష్టము జరిగిందన్నారు.ఇక్కడ కోటి రూపాయలతో కట్టిన షెడ్లు నిరుపయోగముగా మారాయని చెప్పారు.మార్కెట్‌కు రోజు ఎందరో వస్తున్నా ఇక్కడ అగ్నిమాపక నిబందనలు లేవన్నారు. అక్కడకు స్థానిక యంయల్‌ఎ,కలెక్టరు పర్యటించారు కాని నేటి వరకు బాదితులకు ఎలాంటి సహాయం అందలేదన్నారు. ఈకార్యక్రమంలో ఫ్రూట్మగ్రకెట్ వ్యారస్తుఉలు అల్తాఫ్‌షనూరు, భాషాభాయ్, అర్షద్‌బాయ్, కలాం, నూర్,అన్వరుటిడిపి నాయకులు మునియార్, ఖలీల్, వినయ్,దస్తగిరిఅమిదెలాచందు, నాగార్జున,జేపిమస్తాన్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన కార్యక్రమం



- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**ఆదోని రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తుందని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో పూర్తయ్యే సమస్యలు డివిజన్ స్థాయి వరకు వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాలపై నిర్లక్ష్యం చూపొద్దని సూచించారు. నాణ్యతతో గ్రామస్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయా మండలాల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, డిఎల్‌పిఓ నూర్జహాన్, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ, బిసి వెల్ఫేర్ లక్ష్మీనారాయణ, ఉప తహశీల్దార్లు కౌసర్ భాను, వలిభాషా పాల్గొన్నారు.

# లారీడ్రైవర్ బెంగుళూరులో అనుమానస్పద మృతి

**వెల్దుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త**



మండలంలోని యల్.నగరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కురువ రాము(42) బెంగుళూరు వద్ద ఉన్న చింతామణి ప్రాంతానికి హైదరాబాద్ నుంచి లోడింగ్‌తో వెళ్లి అనుమానస్పదంగా మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబసభ్యుల వివరాల మేరకు ఈనెల5న శనివారం సాయంత్రం చింతామణికి లోడింగ్‌తో చేరకున్న లారీడ్రైవర్ రాముడు వంట చేసుకొని మద్యం త్రాగేందుకు వెళ్లి తిరిగి రాకపోయే సరికి క్లీనర్ జయరాంరెడ్డి అతనికి ఫోన్ చేయగా స్విచ్ఆఫ్ వచ్చిందని, తీర ఆదివారం ఉదయం మార్చురీలో శవమై ఉన్నాడని తమకు క్లీనర్ తెలిపాడని కుటుంబసభ్యులు తెలిపారు. అయితే అనుమానస్పదంగా మరణించిన లారీడ్రైవర్‌కు పోస్టుమార్టం జరుగుతుందని అతని ఒంటిపై గాయాలు అయ్యాయని తమకు క్లీనర్‌పై అనుమానం ఉందని కుటుంబసభ్యులు అన్నారు. కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇతని కుమార్తె నర్సాపురం గ్రామంలో మహిళ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవం మరియు మిషన్ ఇంద్రధనస్సు పోస్టర్ల ఆవిష్కరణ



**అవుకు, ఆగస్టు7, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈనెల 10వ తేది నుండి నిర్వహించనున్న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాలలోపు వయస్సు గలవారికి మాత్రం పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మరియు ఇంద్రధనస్సు కార్యక్రమాల పోస్టర్లను అవుకు మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి మండల పరిషత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినోద్ కుమార్, మండల అభివృద్ధి అధికారి పి.వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి శ్రీధర్‌రావు, ఈవోఆర్డీ రామకృష్ణవేణిలు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు నులిపురుగుల మాత్రలను పిల్లలకు ఇవ్వవలసిందిగా అధికారులను కోరారు. మండలంలోని దాదాపు 8500మంది 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో మరియు ఐటీఐ కళాశాలల్లో ఉన్న పిల్లలకు మరియు బడిబయట ఉన్న పిల్లలకు ఆగస్టు 10వ తేదిన ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, కమల్ సాహెబ్, వేణుగోపాల్‌రాజు, దానమ్మ థెరిసమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# పుంగనూరు దహణ కాండకారులకు ప్రజలే తగిన గుణ పాఠం చెబుతారు - బిసి

**కోవెలకుంట్ల, అగస్టు 7, ప్రభాతవార్త**



చిత్తూరు జిల్లా పుంగనూరు వైసిపి నాయకులు చేసిన దహణ కాండకు త్వరలోనే ప్రజలు తగిన గుణ పాఠము చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఒంగోలు, నెల్లూరు జిల్లా తెలుగు దేశంపార్టి కోఅర్డినేటరు బిసి జనార్ధనరెడ్డి అన్నారు. ప్రాజెక్టులను పరిశీలకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి స్వాగతము పలుకడానికి వెల్లిన తెలుగు దేశం కార్యకర్తలపై పుంగనూరులో వైసిపి నాయుకుడు అక్కడి ఎంయల్‌ఏ పెద్దరెడ్డి చేయించిన దహణ కాండానిక ఎంతో మంది గాయాల పాలైనారు. వారిని సోమవారము నెల్లూరు, ఒంగోలు జిల్లా తెలుగు దేశంపార్టి కోర్డినేటరు బిసి జనార్ధనరెడ్డి అసుపత్రికి చికిత్స పొందుతున్న బాదితులను పరామర్శించారు. అనంతరము అయన మాట్లాడుతూ ప్రజలు పిచ్చి వాల్లు కాదు వైసిపి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను నిత్యము గమనిస్తున్నారని తగిన సమయం కోసం వేచి చూస్తున్నారు. ఈ దహణ కాండలకు ఒకే రోజు తగిన గుణపాఠము చెప్పే రోజు దగ్గరలో ఉందని చెప్పారు. ఇప్పుడు ఎవరైతే అమాయక ప్రజలపై దౌర్జన్యము చేశారో అలాంటి వారిని ఊరక వదలి పట్టరని హెచ్చరించారు. మీరు చేస్తున్న తప్పులను ప్రజలకు వివరించడానికి వచ్చిన ప్రతిపక్ష నేతపై రాళ్ళ విసరటము ఎంత దురదుష్ట కరమని అన్నారు. ఇక్కడున్న యస్‌పి వైసిపి నాయకుల అడుగులకు మడుగులు వత్తు తున్నాడని అరోపించారు. అక్కడ ఉదయం నుండి యదేచ్ఛగా రాల్లు, కర్రలు పట్టుకుని వైసిపి నాయకులు తిరుగుతున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడము నేరమన్నారు. ఎప్పుడు వైసిపికే ప్రజలు అదికారము కట్టబెట్టరు మాకు సమయంలో వస్తుంది అప్పుడు చూపిస్తాము తెలుగు తమ్ముళ్ల సత్తా ఏమిటనేది. కావున కార్యకర్తలు ఎవరు మనోదౌర్యయు కోల్పోవద్దని కోరారు.

# ప్రజా యుద్ధ యోధుడు గద్దర్‌అమరత్వానికి అశ్రునివాలి

- లాయరు నరసింహులు

**కోవెలకుంట్ల, అగస్టు 7, ప్రభాతవార్త**




ప్రజా యుద్ధ యోధుడు గద్దర్ అమర త్వానికి అశ్రునివాలని ఉపిడిఅర్ కర్నూలు. నంద్యాల ఉమ్మడి జిల్లాల కమిటి అధ్యక్షులు కరుణాకరు, కార్యదర్శి లాయరు నరసింహులు అన్నారు. సోమ వారము అయన కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లా డుతూ గద్దర్ మోదక్ జిల్లాఓని తుఫ్రాన్ గ్రామంలో 1948 లచ్చమ్మ, శేషయ్య దంపతులుజన్మించాడని చెప్పారు. అయన విద్యాభ్యాసము అంతా నిజామబాద్, మహబూబ్ నగరు జిల్లాల్లో జరిగిందన్నారు. ఈయన స్వయాన ఇంజనీరింగు అభ్యసించాడని చెప్పారు. 1969లో తెలంగాణా ఉద్యమములో చురుగ్గా పాల్గొన్నారు. 1975లో కెనరా బ్యాంకులో క్లర్కుగా చేరి 1984లో ఉద్యోగానిక రాజీనామా చేసి కార్మిక, కర్షక పీడితప్రజలపక్షాన అనేక పోరాటాలోపాల్గొన్నారు. 1990లో జననాట్యమండలి స్థాపించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్య పరచారు. 1997 ఏప్రిల్ 6అయన అయన ఇంటిపై పోలీసులుదాడి చేసి అయనపై కాల్పులు జరిపారు. అయన శరీరములో 3బుల్లెట్లు దిగినా చావును జయించిన ప్రజాయుద్ద యోదుడని చెప్పారు. అనేక విపల్వ సినిమాలకు అయన బాణీలు వినిపించారు. పీడిత జనాలకు అండగ నిలిచారు. అడవి తల్లి ఒడిలో ఒరిగిన అమరవీరుల అశాద్వీపము అయన అలాంటి వ్యక్తి గుండె పోటు అసుపత్రిలో చేరి తుది శ్వాశ విడువడము చాలా బాదకరమని చెప్పారు. అలాంటి ప్రజా యోధుడైన గద్దరుకు అశ్రునివాల్లు అర్పిస్తున్నామని చెప్పారు.

# ఎంఈఓను, డీఈఓను స్పెండ్ చేయాలని స్పందనలో వినతి



**ఆదోనిటౌన్, ఆగస్టు07, ప్రభాతవార్త ;** ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓని, డీఈఓను సస్పెండ్ చేయాలని రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్‌పీఎస్‌ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం కర్నూలులోని కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా పుస్తకాలను అమ్ముతున్నారని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు రూ.20 వేల నుంచి రూ.90 వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లయిన పట్టణంలోని అక్షరశ్రీ, నేషనల్ స్కూల్, నారాయణ, చైతన్య, శారదనికేతన్, భాష్యం, అమరావతి స్కూళ్లలో జరుగుతున్న ఫీజుల దోపిడీకి వత్తాసు పలికి ఏ ఒక్కరోజు కూడా ఎంఈఓ సందర్శించకుండా చర్యలు తీసుకన్న దాఖలాలు లేవన్నారు. వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాలు, రామానాయుడు, అర్జున్, వీరేష్, రవి, శివ, తిమ్మప్ప, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టంగా జిల్లా అండర్-16 బాలుల క్రికెట్ జట్టు



**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 7, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా బాలుల అండర్-16 క్రికెట్ జట్టు పటిష్టంగా తయారయింది. నేడో రేపో జిల్లా ఆటలపోటీల్లో పాల్గొననుంది. ఇందుకు గాను జట్టు పటిష్టంగా ఉందని పలువురు భయపడుతున్నారు. హైదరాబాద్‌లో ప్రాక్టీస్ చేసిన ముగ్గురు ఆటగాళ్లు ఇందులో అడనున్నారు. దీనికి సంబంధించిన జట్టు వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల నుంచి ముగ్గురు, ఆదోని నుంచి ముగ్గురు, కర్నూలు మైనర్ అకాడమీ నుంచి ఇద్దరు పిసిఏ నుంచి ముగ్గురు బేసిక్ అకాడమి నుంచి ఒకరు కర్నూలు స్టేడియం నుంచి ఒకరు ఇందులో హైదరాబాద్‌లో ప్రాక్టీస్ చేసిన ఇద్దరు బ్యాట్‌మ్మెంటన్లు, ఒక బౌలరు ఉన్నారు. మన జట్టు మంచి అటను కనబరిచి జిల్లాకు మంచి పేరు తెస్తుందని అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈమ్యాచ్‌ల్లో మంచి అటను కనబరిచిన అటగాళ్లను స్టేట్‌కు సెలెక్టు చేస్తారని అందులో ఎంతమంది మన జిల్లాకు ఉంటారు అనేది వేచిచూడాల్సి ఉంది.

# వైస్ ఎంపీపీ మృతికి ఎంఎల్‌ఏ నివాళి..



**దుద్ది(కోసిగి), ఆగస్టు 7, ప్రభాతవార్త**

కోసిగి మండల ఉపాధ్యక్షురాలు(వైస్ ఎంపీపీ) ఆవుల నాగమ్మ మృతికి మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి సంతాపం ప్రకటించి ఘనంగా నివాళ్లలర్పించారు.. సోమవారం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి మండల పరిధిలోని దుద్ది గ్రామానికి చేరుకుని మృతిరాలి ఇంటికి వెళ్లి ఆవుల నాగమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళ్లలర్పించారు.. మృతిరాలి కుటుంబాని పరమర్శించి అభయం సూచించారు.. ఆవుల నాగమ్మ పార్టీకి చేసిన సేవలను, ప్రజలకు అందించిన సహకారాన్ని ఎంఎల్‌ఏ కొనియాడారు.. అనంతరం పార్థీవ దేహంపై పూలమాలలు వేసి రెండు సంవత్సరాలుగా ఆమె వైస్ ఎంపీపీగా చేసిన సేవలను గురించి చర్చించారు.. ఎంఎల్‌ఏతో పాటు మండల నాయకులు ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, నాడిగేని నాగరాజు, మఠం జగదీష్‌స్వామి, జంపాపురం బసిరెడ్డి, దుద్ది నాగేష్, వందగల్లు లక్ష్మయ్య, బండ్ల గోవిందు, గానుగ వీరస్వామి, జంపాపురం సర్పంచ్ అహరోను, బుడగ జంగాల అయ్యప్ప, కొరివి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

# మణిపూర్‌లో జరిగిన సంఘటనపై వెల్దుర్తిలో శాంతియుత నిరసన ర్యాలీ

- కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందరిని సమానంగా చూడాలి...



**వెల్దుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త :** మణిపూర్‌లో జరుగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలపై సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో వెల్దుర్తి మండల(దళిత, మైనారిటీ ప్రజాసంఘాల) క్రైస్తవ సమాజం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సిహెచ్‌సి వైద్యశాల నుంచి కొత్తబస్టాండ్, పోలీస్‌స్టేషన్, పాతబస్టాండ్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. పాతబస్టాండ్ తెలుగుతల్లి సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మట్లాడుతూ మణిపూర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరిని సమానంగా చూడాలన్నారు. మణిపూర్‌లో హింస, మారణహోమంపై, చర్చీలను కాలుస్తున్న దానిపై ప్రధానమంత్రి మౌనం వీడాలన్నారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మృతుల కుటుంబాలకు రక్షణ కల్పించాలన్నారు. అనంతరం వారు తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని తహశీల్దార్ శివరాముడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎం ఆర్‌డబ్ల్యూ.సి.యేసేపు, అధ్యక్షులు దేవసుందరం, సెక్రటరీ బాలచిన్నయ్య, వైఎస్‌ప్రెసిడెంట్ శంకిరాజు, ఫాస్టర్లు సత్యం, జాన్‌విక్టర్, బెంజిమెన్, గాబ్రెయిల్, ఇసాకు, లాజరుయేసు, తిమోతి, రవి, జడ్పీటిసి సుంకన్న, ఆగస్టిన్, ఎమ్మార్పీఎస్ గిడ్డయ్య, ఏపి ఎమ్మార్పీఎస్ నవీన్, ప్రశాంత్‌బాబు, టైలర్‌రాముడు, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**- మారణహోమంపై కేంద్రం మౌనం వీడాలి-ఏపి ఏమ్మార్పీఎస్**

మణిపూర్‌లో జరిగిన మారణహోమంపై కేంద్రం మౌనం వీడాలని ఏపి ఏమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నవీన్ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట నవీన్ నాయకులతో కలిసి నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన మహిళల పట్ల దుండగులు ప్రవర్తించిన తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. క్రైస్తవులపై అణగారిన వర్గాలపై ఇటువంటి ఘాతుకానికి పాల్పడిన వారిని ఉరిశిక్ష విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు క్రిష్ణ, పి.టి.రాముడు, మండల నాయకులు యల్లక్రిష్ణ, పెద్దరంగడు, పుల్లయ్య, మధు, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు అందించడంలో జాప్యం

**పెద్దకడుబూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ప్రజలకు తాగునీరు అందించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని సిపిఐ తాలుక కార్యదర్శి భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్‌లు మండిపడ్డారు. సోమవారం మండల పరిధిలోని నౌలకల్ గ్రామంలో ఉన్న చెరువును సిపిఐ బృందం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలకు ఈ చెరువు నుండి తాగడానికి నీరు వెళుతుందని కానీ ఫిల్టర్ కావడం లేదన్నారు. ఫిల్టర్ కాని నీరు తాగితే ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని తెలిసి కూడా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. మండల ఎంపిడిఓ మాత్రం నేను అది చేస్తా..ఇది చేస్తానని..మాయమాటలు చెప్పడమే తప్ప ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారంటే చాలా సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో రాజుకుమారి, చంద్ర, తిక్కన్న, మేకడోన గిడ్డయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు ఆధ్వర్యంలో గద్దర్‌కి ఘన నివాళులు

**ఆదోని, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మాలమహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా గాయకుడు గద్దర్‌కి సంతాప సభ నిర్వహించడం జరిగింది. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది మాట్లాడుతూ ప్రజా గాయకుడు నిరుపేదల పాలిట పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్రం మెదక్ తుప్రాన్ ముద్దుబిడ్డ నౌక గుమ్మడి విట్టలరావు అలియాస్ గద్దర్ అన్నారు. నదియాడే సూర్యుడు గద్దర్ అని అతడు అస్తమించలేదని సూర్యుడు ఎప్పుడు అస్తమించడని మరోచోట ఉదయించే ఉంటాడని గద్దర్ కూడా సూర్యుడు వంటి వాడేనని అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడి పెత్తందారి ఆర్థిక దోపిడీ వర్గాల గుండెల్లో నిద్రపోయిన మన గద్దర్ ప్రజా గాయకులకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. అలాగే దళితుల కోసం వారి హక్కుల కోసం ఎన్నోమార్లు పిడుగులకు తుపాకీ తూటాలకు సహించి అలుపెరుగని వీరుడిగా విప్లవ జ్యోతిగా మన్యం దొర అల్లూరి సీతారామరాజులా పోరాట పటిమను ఆయన ఆశయాలను ఆయన ఆటలు పాటలు సమసమాజ నిర్మాణం కోసం చేస్తామన్నారు. ఆయన ఆశయాల వైపు అందరు పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల కన్వినర్ భరత్, అబేద్కర్‌నగర్ కన్వినర్ నరసింహులు, కైరిప్పుల ఈరన్న, బసవరాజు, మాలమహానాడు ఆలూరు తాలుక స్టూడెంట్ యూనియన్ లీడర్ హరికృష్ణ, విజయ్ తదితరులున్నారు.

# స్పందనకు ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**



స్పందనకు వచ్చే ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరిస్తామని కర్నూలు మున్సిపల్ కమిషనరు ఏ భార్గవ్ తేజ అన్నారు. సోమవారం స్పందన వచ్చిన ఆర్జీలను ఆయన స్వీకరిస్తు వీటికి సత్వరమే న్యాయం జరిగేలా చుస్తామన్నారు. కోడుమూరు రోడ్డు సీతారాం నగర్‌కు చెందిన వినయ్ కుమార్ ఇతరులు తమ వీధి యందు మురుగునీటి సమస్య పరిష్కారం కాలేదని ఈసమస్య వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేయాలని కోరారు. జోహరాపురంకి చెందిన ఈశ్వర్ తమ వీధి యందు సిసి రోడ్డు లేదని వీలైనంత త్వరగా తమ వీధికి సిసిరోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. మారుతినగర్‌కు చెందిన శ్రీరామకృష్ణరెడ్డి ఇతరులు తమ వీధి యందు మౌలిక సదుపాయాలు లేవని దీనిపై కొంత దృష్టిసారించాలని కమిసనరును అభ్యర్థించారు. సంతోష్‌నగర్‌కు చెందిన మౌలా, ఇతరులు తమ వీధి యందు సరియైన రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ లేదని వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయిస్ కాలనీకి చెందిన రాజన్న, ఇతరులు తమ కాలనీ నుండి శ్రీరామ నగర్‌ని కలుపుతూ దారి ఏర్పాటు చేయాల్సిందిగా కమిషనరును అభ్యర్థించారు. స్పందన కార్యక్రమంలో ఎస్‌ఈ వేణుగోపాల్, అసిస్టెంటు సిటి ప్లానర్ రంగస్వామి, ఎంహెచ్‌ఓ విశ్వేశ్వర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాఊ. మేనేజరు చిన్నరాముడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ మృతి బాధాకరం

- ఘన నివాళులు అర్పించిన నాయకులు

**ఆదోనిలీగల్, ఆగస్టు07, ప్రభాతవార్త ;** ప్రజా గాయకుడు గద్దర్ మృతి బాధాకరమని ఆదోని డివిజన్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు, మాలమహానాడు గౌరవ అధ్యక్షులు కుంకనూరు వీరేష్ అన్ననరు. ఈ మేరకు సోమవారం బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక భీమాస్ ఫంక్షన్‌హాల్‌లో ఉద్యమ నాయకులైన గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి విజయం సాధించారన్నారు. ఆయన పోరాటాలు, ఉద్యమాల్లో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నారన్నారు. ఈయన కీర్తి భారతదేశానికి ఆదర్శమన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డివిజన్ సలహాదారులు ధర్మపురం శేషన్న, తాలూకా సలహాదారులు బి.రాముడు, పట్టణ గౌరవ సలహాదారులు బి.మల్లేశ్వరప్ప, బి.చిన్న ఈరప్ప, బి.నాగార్జున, దళిత నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం



**నంద్యాల క్రైం, ఆగష్టు 7, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం వైయస్ జగన్‌రెడ్డి ప్రభుత్వం రా ష్ట్రంలో పురుడుపోసుకుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నాలుగు సంవత్సరాల పాలన రాష్ట్రంలో అద్భుతంగా ఉందని విద్య, వైద్య రైతన్న సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. సోమవారం 38వ వార్డులోని వైయస్ నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలు వుంటే నా దృష్టికి తెలపండి తక్షణ పరిష్కారం చూపిస్తామని భరోసా కల్పించారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమానికి కట్టుబాటుతో పాటురాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడపించాలని జగన్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు ఇంచార్జీ రమణ, కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రముఖ న్యాయవాది బాబురావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# వెల్దుర్తి జాతీయరహదారిపై రెండు బైక్‌లు ఢీ

- ఒకరి మృతి, మరొకరికి గాయాలు...



**వెల్దుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారిపై సోమవారం కర్నూలు వైపుకు రెండు బైక్‌లు ఒకదాని వెనుక ఒకటి వస్తూ ఢీ కొన్నాయి. దీంతో ఇద్దరు ఎగిరి కింద పడ్డారు. ఉలిందకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొంగనపాడుకు చెందిన రామాంజనేయులు ఉరఫ్ అంజి డోన్ వైపు నుంచి స్వగ్రామానికి ద్విచక్రవానం నడుపుతూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు మరొక బైక్‌ను తగిలి కిందపడగా తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. మరొక ద్విచక్రవాహనదారునికి గాయాలయ్యాయి. తీవ్రగాయాలైన అంజిని 108 అంబులెన్స్‌లో హైవే పెట్రోలింగ్ పోలీసులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక అంజి మరణించినట్లు పోలీసులు తెలిపారు.

# మణిపూర్‌లో మహిళల పై జరిగిన అత్యాచారాలకు నిరసనగా శాంతి ర్యాలీ

- మణిపూర్ ఘటన పై ప్రధాని మాట్లాడాలి



**బనగానపల్లె, ఆగస్టు7, ప్రభాతవార్త:** మణిపూర్‌లో మహిళల పై జరుగుతున్న అత్యాచారాలకు, దాడులకు నిరసిస్తూ బనగానపల్లె పట్టణంలో వివిధ ప్రజా సంఘాలు, క్రిస్టియన్ సంఘాలు మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేదం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో సోమవారం అవుకు మెట్ట నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేదం సుబ్బరాయుడు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో 72 రోజులుగా మహిళల పై దాడులు, అత్యాచారాలు, చర్చిలు, ఇళ్లను దహనం వంటి దుర్మార్గాల గురించి ఆ రాష్ట్రంలోని, కేంద్రంలోని బీజేపీ పెద్దలు నిలువరించలేకపోవడం దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలు దేశానికి సిగ్గుచేటన్నారు. దేశానికి సైనికునిగా సేవలు అందిస్తున్న జవాన్ భార్యతోపాటు మరో ఇద్దరు మహిళలను వివస్త్రను చేసిన అక్కడి ప్రభుత్వం కాని, పోలీసులు కాని అడ్డుకోలేకపోకపోవడం దారుణమన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీని పై మాట్లాడకపోవడం, ఖండించకపోవడం దారుణమన్నారు. ఈ ఘటనలో ప్రజలు చనిపోతున్నా, చర్చిల పై, ఇళ్ల పై దాడులుచేసి వాటిని కాల్చివేస్తున్నప్పటికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడకపోవడం దేశానికి సిగ్గుచేటని వారు విమర్శించారు. దేశాన్ని కాపాడుతామని బాధ్యతలు చేపట్టి, ఇప్పుడు బాధ్యతరాహిత్యంగా వ్యవహరించడం ప్రధానికి తగదన్నారు. మణిపూర్‌లో మహిళల పై దాడులకు, ప్రజల మరణాలకు కారకులైన వారిని అరెస్ట్‌చేసి శిక్షించకపోవడం సమంజసంకాదన్నారు. దీని పై సుప్రీంకోర్టు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆదేశించినప్పటికి తగిన చర్యలు తీసుకుని హింసను నివారించలేకపోతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ కలింగిరి రాముడు, ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్దముని, మాల మహానాడు అధ్యక్షులు దాస్, వడ్డె సంఘం నాయకుడు శిల్పి సుబ్బ రాయుడు, సేవకుడు అబ్రహాం, బాలాజీ, వెంక టాద్రి, స్టీఫెన్, యోహాను శిఖామణి, నాగరాజు, మహమ్మద్ రఫి, కృష్ణయ్య, శ్రీనివాసులు పెద్దఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలు అమృతంతో సమానం



**చాగలమర్రి, ఆగస్టు7, ప్రభాతవార్త:** తల్లిపాలు అమృతంతో సమానమని పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచుతాయని జెడ్పీటీసీ లక్ష్మీదేవి పేర్కొన్నారు. సోమవారం చాగలమర్రి పట్టణంలోని మల్లెవీధిలో 1,2,4, 6,16వ అంగన్‌వాడీ సెంటర్లకు సంబంధించి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం గర్భవతులు, బాలింతలకు సంపూర్ణ పోషణ కలిగిన ఆహారం అందిస్తున్నరన్నారు. పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్నమన్నారు. బిడ్డకు తల్లి ముర్రుపాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో రొమ్ము క్యాన్సర్‌ను నివారించవచ్చని వైద్యనిపుణులు పేర్కొంటున్నరన్నారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మలతో కలిసి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. అలాగే చాగలమర్రిలోని కోటగడ్డ వీధిలో 9,10 అంగన్‌వాడీ కేంద్రాల్లో వార్డు సభ్యులు మహబూబ్ షరీఫ్, వైసీపీ నాయకులు ముల్లా గౌస్‌పీర్‌లు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కళావతి, రహమత్, నాగలక్ష్మి, జ్యోతి, సంజీవమ్మ, పద్మా, రజిని తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి



**గడివేముల, ఆగస్టు07, ప్రభాతవార్త ;** మండల విద్యాశాఖను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని మండల విద్యాశాఖ అధికారిణి-2 ఎం.విమలవసుంధరదేవి పేర్కొన్నరు. సోమవారం గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసి గడివేముల ఎంఈఓ-2గా బదిలీపై వెళ్లిన ఎన్.విమల వసుంధరదేవిని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది, గ్రామ సర్పంచ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో నాడు-నేడు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, జేవీకే కిట్లు, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్) నమోదు కార్యక్రమాలను వందశాతం పూర్తి చేయాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. తనకు ఘనంగా సన్మానం చేసినందుకు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్.విమలవసుంధరదేవి 2019లో గడిగరేవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల నమోదు పెంపుకు కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. పాఠశాల హెచ్‌ఎం జె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు జక్కుల సావిత్రి, విద్యాకమిటీ చైర్మన్ వి.శ్రీనివాసులు, ఉప సర్పంచ్ గోదాప్రసాద్, మాజీ విద్యాకమిటీ చైర్మన్ చింతల గోవిందరాజులు, ఉపాధ్యాయులు దస్తగిరమ్మ, నగిరి శ్రీనివాసులు, చంద్రావతి, రాంపుల్లారెడ్డి, మల్లికార్జున, కోమలమ్మ, పుష్పకుమారి, ప్రతాపరెడ్డి, శ్రీరాములు, మారెన్న, కవిత, ప్రసన్నలక్ష్మి, లక్ష్మీదేవి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా వీధి కుక్కలు -భయాందోళనల్లో ప్రజలు



**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 7, ప్రభాతవార్తః** నంద్యాల వెంకటాచలం కాలనీ, అగర్‌బత్తిల వీధి యందు వీధి కుక్కలు హాల్‌చల్ చేస్తున్నాయి. వీధుల్లో పిల్లలు, వృద్దులు, మోటార్‌బైక్‌ల వెంట వీధుల కుక్కల దాడి ఎక్కువ అయిందని ఎప్పుడు ఏవరిని కరుస్తాయోనని ప్రజలు భయా ందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. వీధి కుక్కలు గుంపులు గుంపులుగా చేరి మోటార్‌బైక్‌లను వెంబడిస్తున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కుక్కలతో ఎప్పుడు ఏమిజరుగుతుందోనని పిల్లలను అంగళ్ళకు పంపాలన్న తల్లిదండ్రులు భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు వీధి కుక్కలకు టీకాలు వేసి అక్కడే వదిలిపోవడంతో అవి మరింత రెచ్చిపోయి జనాలపైన స్వైర్యవిహారం చేస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కులను శాశ్వతంగా దూరం చేయాలని కోరుతున్నారు.

## ప్రజల్లో భద్రత, భరోసా కల్పించేందుకే కవాత్

**- పట్టణ పురవీధులు, సమస్యాత్మక ప్రదేశాల్లో పర్యటించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్**




**ఆదోనిటౌన్, ఆగస్టు07, ప్రభాతవార్త ;** ప్రజలకు భద్రత కల్పించేందుకు వారికి భరోసా నిచ్చేందుకు బెటాలియన్-99 రాపిడ్ యాక్షనన ఫోర్స్ వారు కవాత్ నిర్వహించామని డీయస్పీ శివనారాయణస్వామి తెలిపారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాత్ డీయస్పీ ఆధ్వర్యంలో జరిగింది. కవాతు టూటౌన్ పోలీస్‌స్టేషన్, కోట్ల కూడలి, శ్రీనివాసభవన్, వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ పరిధిలోని సమస్యాత్మక ప్రదేశాల్లో కలియతిరిగి ఫోర్స్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ ఎస్పీ క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు బెటాలియన్-99 కమాండర్ బాగేల్ ఫోర్స్‌తో పట్టణంలో సమస్యాత్మక ప్రదేశాల్లో తిరిగామన్నారు. రాబోవు వినాయకచవితి, తదితర పండగలు, ఎలక్షన్‌లలో ఆ ప్రదేశాల్లో పట్టు సాధించేందుకు ఈ కవాత్ నిర్వహించినట్లు తెలియజేశారు. అంతేగాకుండా ప్రజలకు భరోసా కల్పించి, భద్రత, భయం లేకుండా ఉండేందుకు కవాత్ ద్వారా అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఆయనతో పాటు సీఐలు విక్రమసింహా, నరసింహరాజు, మంజునాథ్, ఎస్ఐలు జయశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక మహిళ మృతి



**బేతంచెర్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామానికి చెందిన చిక్కా పుష్పావతమ్మ(48)అనే మహిళ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు. వివరాల మేరకు మృతురాలు కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతూ తాళలేక గతనెల 26వ తేదిన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు భర్త మహేశ్వరప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## కౌలు పీర్ల స్వామి పెద్దసరిగెసు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**పత్తికొండ, ఆగస్టు7, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో మడ్డిగేరి వీధిలో హసన్‌స్వామి, ఉసేన్‌స్వామికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చక్రచీటీ చదివించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భాగంగా మాజీ వార్డుమెంబర్ నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రసాదంతో మొక్కులు తీర్చుకున్నారు. ఘనంగా చిన్నపీర్ల పండుగ సందర్భంగా మడ్డిగేరి వీధిలో హిందువులు, ముస్లింలు సమానంగా ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నరన్నారు. ప్రత్యేకంగా ముస్లింవీధిలో హిందువులు ఎక్కువ శాతం ఉండడం వల్ల చిన్నపీర్ల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం సాంప్రదాయమన్నారు. హసన్‌స్వామి, ఉసేన్‌స్వామి వార్ల భక్తులు అనుకున్న కోర్కెలు నెరవేరుతాయని స్వామివారిని దర్శించుకుంటే ఆ స్వామివారికి మొక్కుబడులు అందించి తమ ప్రసాదాన్ని పొందుతారన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రతి ముస్లిం, హిందువులు పాల్గొంటురన్నారు.



## రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ భాజపా ప్రభుత్వానికి చెంపపెట్టు



**నంద్యాల టెక్కె, ఆగస్టు 07, ప్రభాతవార్త:** పరువునష్టం కేసులో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం కోల్పోయి తిరిగి సభ్యత్వం పునరుద్ధరణ పొందడం భాజపా ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం రాహుల్ సభ్యత్వం పునరుద్ధరణ పట్ల నంద్యాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కూడలిలో స్వీట్లు పంచి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతల మోహన్‌రావు మాట్లాడుతూ పార్లమెంటులో రాహుల్ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేకనే భాజపా అనర్హత వేటు వేయించిందని కాని సత్యం ఎప్పటికైనా గెలుస్తుందనే అనడానికి నిదర్శనం సుప్రీంకోర్టు తీర్పు అన్నారు. 138రోజుల తరువాత రాహుల్‌గాంధీ నేడు పార్లమెంటులో అడుగుపెట్టారని తనకు పదవి ఉన్నా లేకున్నా ప్రజల తరుపున తన పోరాటం కొనసాగిస్తానని ప్రకటించారన్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడి దేశాన్ని వదిలి పారిపోవడానికి సహకరించిన భాజపా ప్రభుత్వం పార్లమెంటులో సమాధానం చెప్పలేక ప్రశ్నించిన వారిపై ఈడీ, సీబీఐలను ఉసిగొల్పుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆరోపించారు. పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయాల రుణాలను మాఫీ చేస్తూ ఆభారాన్ని ప్రజలపై మోపుతూ ముక్కుపిండి వసూలు చేస్తుందని, క్రూడాయిల్ ధర తగ్గినప్పటికి ఇంధన ధరలు తగ్గించకుండా భారాలు మోపుతుందన్నారు. బీ అంటే బాబు, జె అంటే జగన్, పీ అంటే పవన్ కళ్యాణ్ అని రాష్ట్రంలోని వైకాపా, తెదేపా, జనసేన పార్టీలు భాజపాకు సహకరిస్తూ ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏపీకి ప్రత్యేకహోదా, యువతకు ఉపాధి కేవలం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరగుతుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. దేశాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రె గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, జిల్లా కోశాధికారి ఎస్‌వైడీ.ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పసుపుల అజయ్‌కుమార్, నారాయణ, రాజు, దిలీప్, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో మొహరం



**తుగ్గలి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా అందరు కలిసికట్టుగా భక్తిశ్రద్దలతో ఉత్సాహంగా గ్రామపెద్దలు, ప్రజల సమక్షంలో మొహరం వేడుకలను జరుపుకున్నారు. నాలుగు రోజులుగా గ్రామంలోని పీర్లచావడిలో కొలువుదీరిన పీర్లకు పూజలు చేస్తూ భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. రాత్రివేళలో కుల, మతాలకు అతీతంగా అలాయ్ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. పీర్లకు మొక్కులు తీర్చుకోవడానికి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లిన భక్తులు తిరిగి స్వగ్రామానికి చేరుకోవడంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నాలుగురోజులుగా పీర్ల పండుగ సోమవారంతో ముగిసింది. సాయంకాలం పీర్లను ఊరిచివరన నిమజ్జనం చేయడం జరిగిందని గ్రామపెద్దలు, ప్రజలు తెలిపారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందాలి



**పెద్దకడబూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** సూగూరు డిస్ట్రిబ్యూటర్ కింద ఎల్ఎల్‌సి కాలువ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందాలని ఎవరైనా నీటి చౌర్యానికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిధి లోని రాగిమాన్‌దొడ్డి సమీపంలో ఎల్ఎల్‌సి కాలువపై ఉన్న తూముద్వారా దిగువ కాలువకు ప్రత్యేక పూజలు చేసి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల విజ్ఞప్తి మేరకు తుంగభద్ర డా ్యంనుండి ఎల్ఎల్‌సి కాలువకు వచ్చిన వెంటనే సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. నీటి చౌర్యానికి పాల్పడకుండా చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కాలువ ద్వారా రాగిమాన్‌దొడ్డి, హెచ్.మురవణి, కంబదహాలు, జగ్గాపురం, చిలకలడోణ గ్రామాల వరకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ లక్ష్మణ్‌కుమార్, ఏఈ మణికంఠ, లస్కర్‌లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


## కోసిగి మండల ఉపాధ్యక్షురాలు మృతి..

**:-భర్త మరణాన్ని తట్టుకోలేక మృతి..:-మరణంలోనూ వీడని భార్యభర్తల బంధం..**



**దుద్ది(కోసిగి), ఆగస్టు 7, ప్రభాతవార్త :** వారికి వయసు ఉడిగినప్పటికి వృద్దాప్యంలో ఉంటూనే ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ వారిద్దరిని మరణం వరకు కొనసాగించింది.. ముసలి వయసులో భర్త మృతి చెందగా తట్టుకోలేని ఆవుల నాగమ్మ(70) అనే మండల ఉపాధ్యక్షులు కూడా మృతి చెంది మరణంలో కూడా వీడని బంధంగా మారిన సంఘటన సోమవారం కోసిగి మండలంలోని దుద్ది గ్రామంలో చోటు చేసుకుంది.. మండల పరిధిలోని దుద్ది గ్రామానికి చెందిన ఆవుల నాగమ్మ వైకాపా ప్రభుత్వంలో ఎంపీటీసీగా ఎంపికై మండల ఉపాధ్యక్షరాలి(వైస్ ఎంపీపీ) ఎన్నికైంది.. అయితే ఇటీవల తన భర్త ఆవుల లస్కర్ ఈరన్న అనారోగ్యంతో మృతి చెందాడు.. మలి వయసులో తనకు తోడు ఉంటున్న తన భర్త మరణాన్ని జీర్ణించుకోలేక తాను సైతం దిగులుగా ఉంటూ అనారోగ్య పాలైంది.. దీంతో హుటాహుటిన తన కుమారులు చికిత్స నిమిత్తం కర్నూలుకు తీసుకెళ్లారు.. అక్కడ కోలుకోలేక మృతి చెందింది..దీంతో మలి వయసులో కూడా భార్యభర్తలు తమ బంధాన్ని వీడిపోలేదని గ్రామస్థులు చరి ్చంచుకున్నారు.. ఆవుల నాగమ్మ మృతి పట్ల మండల అధ్యక్షులు ఎంపీపీ లవకుశ ఈరన్న, కాంట్రాక్టర్ బసిరెడ్డి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,లు సంతాపం వ్యక్తం చేసారు..

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**హొళగుంద, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ పార్టమెంట్‌లో సభ్యత్వం పునరుద్దరించడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా ఆద్వర్యంలో సోమవారం మండలంలోని నాయకులు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే అన్నివర్గాలకు అనుకూలమైన పార్టీ అన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం తిరిగి పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేష్, ఆంజనేయులు, వెంకటేష్, సిద్దప్ప, పర్శప్ప, హరూన్, మతీన్, బసవరాజు, మల్లేష్, శివకుమార్, సిద్దమల్ల, బసవ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళోడా..మంగళది అన్న వారి నాలుకలపై వాతలు పెట్టండి

**:- నాయీబ్రాహ్మణ నందా యువసేన జిల్లా అధ్యక్షులు రవిచంద్ర కుమార్ నందా**



**పత్తికొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మంగళోడా..మంగళది అన్నవారి నాలుకలపై వాతలు పెట్టండి అని నాయీబ్రాహ్మణ నందా యువసేన జిల్లా అధ్యక్షులు రవిచంద్ర కుమార్ నందా అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జెసి ప్రభాకర్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళోడా..మంగలోడా..అంటూ ఏబిఎన్ చానల్‌లో మాట్లాడిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జీఓ 52ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. మమ్మల్ని కులంపేరుతో పిలిచే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలతో నాయీబ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతిన్నాయని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఆయన మెడలు వంచుతామని హెచ్చరించారు. బిసి వర్గాలలోనే వారికి వారికి చిచ్చులు పెట్టి చోద్యం చూస్తున్నారని బిసి వర్గాలు కూడా మేల్కోవాలన్నారు.

## జగనన్న కాలనీ ప్రారంభోత్సవంలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : సర్పంచ్ అరుణ్‌కుమార్



**దేవనకొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో జగనన్న కాలనీ ఈ నెల 20న ప్రారంభోత్సవం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్, హౌసింగ్ ఈఈ ప్రభాకర్‌లు సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం జగనన్న కాలనీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో తెర్నేకల్ గ్రామంలో మొదటి దశ కింద 199ఇళ్లకు గాను 84ఇళ్లు పూర్తి కావడంతో జిల్లా కలెక్టర్ సృజన ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీన జగనన్న కాలనీలు ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలియజేశారు. 84ఇళ్లు పూర్తయ్యేందుకు కృషి చేసిన అధికారులకు సర్పంచ్ అరుణ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త లుముంబా, ఉపసర్పంచ్ ఈరన్న, హౌసింగ్ డిఈ ఆదినారాయణ, విద్యుత్ శాఖ డిఈ సుధాకర్, ఏడిఏ రామకృష్ణ, ఏఈ నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి సునీత, సచివాలయ కన్వీనర్లు వాల్మీకి రాఘవేంద్ర, చాప ఈరన్న, వైసిపి నాయకులు లింగన్న, యేసేపు, నాగన్నలు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటికి విజేత స్కూల్ విద్యార్థి

**:- అభినందించిన తహశీల్దార్ కుమారస్వామి**




**ఆస్పరి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ఆస్పరి పట్టణానికి చెందిన ఆర్‌పి జితేందర్ సింగ్ ఇడుపులపాయలోని త్రిపుల్ ఐటికి ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి స్థానిక విజేత ఇంగ్లీష్ మీడియాం హైస్కూల్‌లో చదివాడు. సోమవారం సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్‌పి జితేందర్ సింగ్‌ను జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, తహశీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఈఓఆర్‌డి నరసింహారెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ యమునప్ప, విఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, తహశీల్దార్ కుమారస్వామిలు మాట్లాడుతూ కష్టపడి చదివి త్రిబుల్ ఐటీలో సీటు సాధించి తన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నాడని కొనియాడారు. అనంతరం విద్యార్థి జితేందర్‌సింగ్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులను చక్కగా చదువుకునేందుకు ప్రోత్సహించారని ప్రత్యేక తరగతులు నా విజయానికి తోడ్పాటునందించాయని కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మిల సహకారం మరువలేనిదన్నారు.

## మూతపడ్డ పశువైద్యశాల




**చాగలమర్రి, ఆగస్టు7, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఉన్న పశువైద్యశాల సోమవారం మండల పశువైద్యాధికారి ఉన్నా కూడా ఉదయం 11.30గంటల సమయం అయిన కూడా తెరుచుకోలేదు. తెరుచుకోకపోవడంతో పాడిరైతు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానిక వైద్యశాలలో వైద్యులు సోమవారం కావడంతో చాగలమర్రిలోని స్పందన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అక్కడ మిగిలిన సిబ్బంది ఎవరు ఆసుపత్రికి రాకపోవడంతో ఆసుపత్రి తెరుచుకోలేదు. గ్రామీణ పశువైద్యం పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలువురు పాడిరైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎదుగుదల లేదని మొక్కజొన్న పంటను దున్నేసిన రైతన్న

**-దాదాపు రూ.60 వేలు నష్టం**



**కొత్తపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మండలంలో అధిక వర్షాలకు మొక్కజొన్న పంట ఎదుగుదల రాకపోవడంతో పంటను దున్నేస్తున్న రైతన్నలు. ముసలిమడుగు గ్రామంలో పులిచెర్ల పుల్లన్న అనే గిరిజన రైతు తనకున్న నాలుగు ఎకరాలలో మొక్కజొన్న సాగుచేశాడు. అయితే అధిక వర్షాలు రావడంతో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతినడం వలన ఎదుగుదల లేక పోవడంతో దిక్కుతోచని స్థితిలో సోమవారం ట్రాక్టర్‌తో నాలుగు ఎకరాల పంటను దున్నివేశాడు. మొక్కజొన్న పంటకు కొరకు సుమారు రూ. 60వేల వరకు పెట్టుబడి అయిందని పంట ఎదుగుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే మండలంలో పలు గ్రామాలలో రైతులు పంటను దున్నే పరిస్థితులు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలని లేక పోతే రైతుల పరిస్థితి దారుణంగా మారుతుందని రైతులు తెలిపారు.

## అక్రమ మద్యంవిక్రేత అరెస్ట్ - కేసు నమోదు

**బేతంచెర్ల, ఆగస్టు7, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని బుగ్గానిపల్లెకు చెందిన శివనాగేంద్ర గౌడ్ అనే వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తుండగా అరెస్ట్‌చేసి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్‌నాయక్ సోమవారం తెలిపారు. సమాచారం మేరకు బేతంచెర్ల పట్టణంలోని కర్నూలు రహదారి కూడలి సమీపంలో అక్రమ మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడిచేసి అతని వద్ద నుండి 11మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రభుత్వ ప్రయారిటీ బిల్డింగ్స్ నిర్మాణాలు పూర్తి చేయండి

## ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్ష

**కర్నూలు, ఆగస్టు 07, ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రయారిటీ బిల్డింగ్స్ నిర్మాణాలు ఆగస్టు 15 లోపల పూర్తి చేసి సంబంధిత శాఖల అధికారులకు స్వాధీనం చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రయారిటీ భవనాలకు సంబంధించి ఎమ్మిగనూరు, గోనెగండ్ల ,కోడుమూరు ,ఓర్వకల్లు, క్రిష్ణగిరి ,పత్తికొండ, వెల్దుర్తి మండల ఇంజనీర్లు వారి పనులలో కేవలం 50 శాతం మాత్రమే పనులు పూర్తి చేశారని, నిర్దేంచబడిన 160 ప్రియార్టీ బిల్డింగ్ ల పనులు పూర్తి చేయాలని అందరు ఇంజనీర్లకు అదేశించారు. పెయింటింగ్ తో సహా ఈనెల ఆగస్టు 15 తారీకు లోపల సంబంధిత ప్రభుత్వ అధికారులకు అందజేయలని ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి ఆలూరు ,ఎమ్మిగనూరు, ఆదొని మొదలగు 12 మండలాలు గృహ నిర్మాణంలో వెనుకబడి ఉన్నాయని , తెర్నేకల్లు జగనన్న లేఅవుట్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కేటాయించబడిన 15,634 గృహాలకు కాను 14,444 గృహాలు పూర్తి అయినాయని 223 లే అవుట్లకు స్వాగత ద్వారాలకు సాంకేతిక అనుమతులు ఇంకా పూర్తి కాలేదని హౌసింగ్ పిడి కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. మీకు ఇచ్చిన టార్గెట్ ఎందుకు పూర్తి చేయలేదని దేవనకొండ ఎంపీడీవో ని ఆరా తీశారు, ఎంపీడీవో నుండి సరైన సమాధానం రానందున అలాగే ప్రతి ప్రభుత్వ పనులయందు ఎంపీడీవో అలసత్వం వహిస్తున్నారని అందుకు గాను శోకాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా జడ్పీ సీఈవోని ఆదేశించారు. ఆలూరు ఎంపీడీవో ,కృష్ణగిరి ఎంపీడీవో ,గూడూరు అర్బన్ మున్సిపల్ కమిషనర్ ల పరిధిలో ఉన్న ఇంజనీర్ అసిస్టెంట్ లు పనులు సరిగా చేయనందున మరియు ఇంకా మొత్తం తొమ్మిది మండలాల ఇంజనీర్ అసిస్టెంట్ లు నిర్దేశించిన పనులు పూర్తి చేయనందున వారికి ఛార్జ్ షీట్ ఇవ్వాలని సంబంధిత ఎంపీడీవోలను ఆదేశించినారు. పత్తికొండ-2 ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు నిర్దేశించిన 102 గృహాల గాను ఒకటి కూడా ఏడు రోజుల్లో మొదలు పెట్టని కారణంగా అతనిని వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా ఎస్ ఈ పిఆర్ ని ఆదేశించారు. అతని స్థానంలో వేరొకరిని పనులు చూడటానికి ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవోని ఆదేశించారు. వెల్దుర్తి ఇంజనీరింగ్ అసిస్టెంట్ తనకు కేటాయించబడిన 85 గృహాలకు గాను ఒకటి కూడా ప్రారంభించినందున అతని జీతాన్ని ఆపవలసిందిగా ఎంపీడీవోను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ జిఓఎంఎస్ నెం.133 ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ, డిస్ట్రిక్ట్ రిజిస్టర్, డిపిఓ సభ్యులుగా, మండల స్థాయిలో తహశీల్దారు, ఎంపిడిఓ, సబ్ ఇన్స్పెక్టర్ సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కమిటీ ద్వారా భూతగాదాలు, కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకు గాను ప్రతి శనివారం మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించి



అందులో తీసుకున్న నిర్ణయాలను మినిట్స్ రూపంలో సోమవారం నాటికి అందజేయాలని సిపిఓను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నందు 15 రోజులలోపు పరిష్కారం కానీ సమస్యలు జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ నందు పరిష్కరించడంతోపాటు వాటి వివరాలను జగనన్నకు చెబుదాం పోర్టల్ నందు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 42 వార్డులు, 1 సర్పంచ్ స్థానం (కౌతాళం మండలం, బదినేహాళ్ గ్రామ పంచాయతీ) స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అందుకుగాను ఆగస్టు 8వ తేది నుంచి 10వ తేది వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 11వ తేదిన నామినేషన్ల, పరిశీలన, 12వ తేది ఆపిల్స్ తీసుకోవడం జరుగుతుందని, 14వ తేది నామినేషన్లు ఉపసంహారణ, 19వ తేది ఎన్నికల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ గ్రామాల్లో అయితే ఎన్నికలు నిర్వహిస్తారో సదరు గ్రామాల వరకు మాత్రమే కోడ్ వర్తిస్తుందన్నారు.సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధనోత్సవాలకు కర్ణాటక ముఖ్యమంత్రికి ఆహ్వానం



**మంత్రాలయం,ఆగస్టు 7,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఈ నెల 29వ తారీఖు నుండి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాలకు శ్రీమఠం అధికారులు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు ఆహ్వానం అందించారు.శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో కలిసి ఆరాధనోత్సవాల ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రికి అందజేశారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు అధికారులు తెలిపారు.

## కారు బోల్తా..నలుగురికి తీవ్రగాయాలు..

:- అర్థరాత్రి రోడ్డు ప్రమాద బారిన పడ్డ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుటుంబ సభ్యులు :- కర్నూలులోని గౌరీగోపాల్ ఆసుపత్రిలో చికిత్స



**తుగ్గలి,ఆగస్టు 7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి రైల్వే క్రాస్ రోడ్డు సమీపాన కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి కుమారుడు వైసిపి నాయకుడు శ్రీనివాసరెడ్డి,సహకార సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి,శ్రీనివాస్‌రెడ్డి సతీమణి రంగమ్మ,ఉప్పర్లపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు విజయమ్మ, అరుణమ్మలు హైదరాబాద్‌లో ఒక ఫంక్షన్‌కు హాజరై తిరిగి తమ స్వగ్రామమైన తుగ్గలికి వస్తుండగా తుగ్గలికి 3కి.మీల దూరంలో రోడ్డు ప్రమాదం సంభవించి తీవ్రగా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయాలు పొందిన శ్రీనివాస్‌రెడ్డి,రంగమ్మ,విజయలక్ష్మి, అరుణమ్మలు కర్నూలులోని గౌరీగోపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

- హాజరైన కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్




**కోడుమూరు,ఆగస్టు 7, ప్రభాతవార్త :** దేశ వ్యప్తంగా జరుగుతున్న 9వ చేనేత జాతీయ దినోత్సవ వేడుకలు కోడుమూరులో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు స్థానిక చేనేత కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను చేనేతలు శాలువ కప్పి, నూలు పోగు దండాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. చేనేత కార్మిక సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీఠ వేశారన్నారు. ప్రతి ఏటా చేనేత రంగానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం స్థానిక చేనేత కార్మికులు పలు సమస్యల గురించి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక చేనేత కార్మిక సంఘం నాయుకులు సి.బి అజయ్‌కుమార్,సి.బి క్రిష్ణవేణి,సి.బి ముని,సి.బి దానకర్ణ,గోట్ల విజయ్,జయ్యన్న,వెంకటేశ్వర్లు,ఏకాంబరం,లాయర్‌ప్రభాకర్,అద్దగుల రాజశేఖర్‌రెడ్డి,ప్రతాపరెడ్డి,కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పై మురుగు ..వేసేదెల అడుగు



**కొత్తపల్లి,అగస్టు7,ప్రభాతవార్త ;** మండలం లోని నందికుంట గ్రామంలో మురుగుకాలువలు లేక పోవడంతో ఎస్సి కాలనీకి వేళ్లే రహదారిపై మురుగునీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.గత వారంలో కురిసిన వర్షాలకు నీరునిలిచి మడుగుల మారింది.రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి రహదారిపై మురుగునీరు ఆగకుండా చర్యలు తీసుకోవాలని కాలనివాసులు కోరుతున్నారు.

## సిద్దాపురం ప్రాజెక్టుపై ప్రభుత్వానికి చిన్నచూపు తగదు-బుడ్డా



**వెలుగోడు,ఆగస్టు 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిద్దాపురం చెరువు (బుడ్డావెంగళరెడ్డి సాగర్ ప్రాజెక్టు)పై వై.ఎస్.ఆర్.సి.పి.ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్దభేరి కార్యక్రమంలో భాగంగా ఆయన సిద్దాపరం ప్రాజెక్టును రైతులతో కలిసి సంధర్శించారు. చెరువుకట్టపై పెరిగిన ముళ్ళ పొదల, వృక్షాలను తొలగించక పోవడం పట్ల ఆయన హాసనం వ్యక్తం చేశారు. వేలాది ఎకరాలకు సాగునీరు అంధించే సిద్దాపురం ప్రాజెక్టును నిధుల లేమితో అధికారులు, ప్రభుత్వం గాలికి వదిలేశారన్నారు. చెరువు కట్ట చిన్నతూము,పెద్దతూము మరియు లిఫ్ట్ ఇరిగేషన్ మెయిన్‌పవర్ ట్రాన్స్‌ఫార్మల వద్ద ఏపుగా పెరిగిన పొదలు చూపిస్తూ ప్రభుత్వానికి సెల్ఫీఛాలెంజ్ విసిరారు. ఎప్పుడు సొంత నిధులతో ప్రజాసేవ చేస్తున్నా అంటు ఊదరగొట్టే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వేల ఎకరాలకు సాగునీరు అంధించే ప్రాజెక్టుపై కమురుకున్న ముళ్ళపొదలను తొలగించి పంట కాలువలను ఏర్పాటు చేయాలన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే వైకాపా ప్రభుత్వం రైతులను నట్టేట ముంచడమే కాక ఉన్న ప్రాజెక్టులను సైతం నిర్లక్ష్యం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్నారని ఆఆయన విమర్శించారు. రాయలసీమలో ప్రాజెక్టుల సంధర్శన కోసం పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూచి తట్టుకోలేక తాడెపల్లిల పిల్లి, పుంగనూరు పుడంగి అడ్డుకునేందుకు కార్యకర్తలను ఉసికొలిపి టిడిపి నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసేందుకు పోలీసులను అడ్డం పెట్టుకొని దాడులకు పాల్పడ్డారని తిరిగి టిడిపి పైనే కేసులు పెడుతున్నారని కేసులకు భయపడేది లేదని నిత్యం ప్రజల పక్షానే నిలుస్తామని ఆయన తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ప్రతి మండలంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరై నేడు నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుల పనులను పరిశీలిన చేసి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తిరుపతయ్య, రాజారెడ్డి, శరత్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, రవీంద్రా,మలికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పూర్తిదశలో మెడికల్ కళాశాల



**నంద్యాల క్రైం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణ పూర్తిదశలో ఉందని త్వరలో కళాశాలను ప్రారంభం చేయనున్నట్లు నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లాలోని మెడికల్ కళాశాలను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పరిశీలించారు. నిర్మాణ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మెడికల్ కళాశాలలో సీట్ల భర్తీ పూర్తి జరుగుతుందని తెలిపారు. గత తెదేపా పాలకులు మెడికల్ కళాశాలపై కోర్టుకు ఎన్ని అటంకాలు కలిగించినా కళాశాలను దిగ్విజయంగా పూర్తిచేస్తున్నామన్నారు. కళాశాలను శరవేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భారతదేశాన్ని ప్రపంచ ఫార్మసి అని పిలుస్తున్నారు



**కల్లూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజలు భారతదేశాన్ని ఫార్మసీ అని పిలుస్తున్నారని 140 దేశాలకు మందులు రూ.10 వేల రూపాయలకు లక్ష మాత్రలు సరఫరా చేస్తున్న మనదేశంలో ఫార్మసిస్టుపైన దృష్టిపెట్టాలని కోరారు. మన దేశం యొక్క ఆరోగ్యభద్రత ఇంకా మెరుగుపడాలని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య వైద్యం, న్యాయం ప్రజలకు అందించగలిగిన ప్రభుత్వమే ఉత్తమ ప్రభుత ్వంగా చరిత్రలో నిలిపోతుంది. అదే మేం రాష్ట్రంలో సాధిస్తున్నాం. ప్రజల మనిషి జనహృదయనేత ముఖ్యమంత్రి పేద వర్గాల పక్షాన నిలబడి శ్రమపడుతున్నారని ఎంపీ సంజీవ్‌కుమార్ పేర్కొన్నారు. మీరు కూడ దేశవ్యాప్తంగా ఇటువంటి పథకాలు అమలు చేయాలని కోరారు. పార్లమెంటులో ఫార్మసి సవరణ బిల్లులపై ఎంపీ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ జెఅండ్‌కె కేంద్ర పాలిత ప్రాంతం మరియు ది లడక్ యూనియన్ అడి మ్రని స్ట్రేషన్ కలను సాకారం చేసుకునే దిశగా ఇది మరో అడుగు అన్నారు. సబ్కాసాత్, సబ్కావికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ నేను జిఓఐని అభినందిస్తున్నాను. భారతదేశంలోని అన్ని ప్రాంతాలను సమానంగా చుసుకోవడం జెఅండ్‌కెని తిరిగి నిర్వహించడం కోసం నేను హైలైట్ చేయాలనుకుంటున్నాను అన్నారు.

## వచ్చారు వెళ్లారు - బాదితులకు అందని సహాయం-భూమా



**నంద్యాల విద్య,అగస్టు 7,ప్రభాతవార్త :** కూరగాయల మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదాను చూడటానికి అదికార పార్టి నాయకులు జిల్లా కలెక్టరు వచ్చారు వెళ్లారు కాని నేట్కిఇ బాదితులకు సహాయం అందలేదని మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారము ఉదయం నంద్యాల కూరగాల మార్కెట్‌ను అయన పరిశీలించి బాదితులను ఓదార్చారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ అగ్నిప్రమాదము జరుగడము చాలా బాదాకరము ఈ ప్రమాదములో పండ్ల వ్యాపారులు సర్వం కోల్పోయారన్నారు. వీరిని అదుకోవాల్సిన అదికార పార్టినాయుడు, జిల్లా సర్వోన్నత అదికారి ఇక్కడకు వచ్చారు తిరిగి వెల్లారు కాని వారికి ఎలాంటి న్యాయం జరుగ లేదన్నారు.వీరితో నెల నెల బాడుగలు అలాగే పన్నులు వసూలు చేస్తున్నారు. కాని సరి అయిన సౌకర్యాలు కల్పించడము లేదని అరోపించారు. ఇక్కడ వ్యాపారులు బారీ స్థాయిలో నష్ట పోయారని వారికి అదుకోవాల్సిన ప్రభుత్వం ఊరక చూసి వెల్లిడము తప్ప తక్షణ సహయం కింద ఏమి ఇవ్వలేదన్నారు. ఇక్కడి వ్యాపారులు రైతుల వద్ద నుండి బారీ మొత ్తంలో పండ్లు కొనుగోలు చేశారు అకస్మాత్తుగా జరిగిన అగ్ని ప్రమాదములో పండ్లతో పాటు వాహనాలు కూడ కాలి పోయాయని చెప్పారు. ఈ ప్రమాదములు లక్షల్లో అస్తి నష్టము జరిగిందన్నారు.ఇక్కడ కోటి రూపాయలతో కట్టిన షెడ్లు నిరుపయోగముగా మారాయని చెప్పారు.మార్కెట్‌కు రోజు ఎందరో వస్తున్నా ఇక్కడ అగ్నిమాపక నిబందనలు లేవన్నారు. అక్కడకు స్థానిక యంయల్ఎ,కలెక్టరు పర్యటించారు కాని నేటి వరకు బాదితులకు ఎలాంటి సహాయం అందలేదన్నారు. ఈకార్యక్రమంలో ఫ్రూట్మగర్కెట్ వ్యారస్తుఉలు అల్తాఫ్‌షనూరు, భాషాభాయ్, అర్షద్‌బాయ్, కలాం, నూర్, అన్వరుటిడిపి నాయకులు మునియార్, ఖలీల్, వినయ్,దస్తగిరిఅమిదెలా చందు, నాగార్జున,జేపిమస్తాన్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో గాయపడిన, అరెస్టు కాబడిన వారిని పరమార్శించిన బిటి నాయుడు



**నంద్యాల క్రైం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనార్థం వెళ్లిన సందర ్బంగా తంబళ్ళపల్లి నియోజకవర్గం అంగళ్లు, పుంగనూరులలో వైకాపా శ్రేణుల దాడిలో గాయపడిన మదనపల్లె అసుపత్రిలో చికిత్సపొందుతున్న టిడిపి నాయకులను, అలాగే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఉంచిన టిడిపి నాయకులను జిల్లా టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు ప్రతినిధులతో కలిసి పరామర్శించడం జరిగింది. వారికి కోర్టులో బెయిల్ నిమిత్తం తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగ ప్రతినిధులతో చర్చించి విలైనంత త్వరగా బెయిల్ ద్వారా బయటకు రావాలని వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. వైసీపీ నాయకులు అక్రమకేసు పెట్టి కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వారిని కాపాడుకునేందుకు ముందుగా బెయిల్ కోసం ప్రయత్నాలు చేయుచున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకొని కొనసాగిస్తున ్న అరాచకాలకు, అప్రజాస్వామ్య విధానాలకు చరమగీతం పాడి బుద్దిచెప్పెరోజులు ఎంతో దూరం లేదని త్వరలోనే వారికి బుద్దిచెబుతారని పేర్కొన్నారు.

## అక్రమంగా సొంతపొలాన్ని అక్రమించిన అగ్రవర్ణ దుండగులు



**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 7, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని బండిఆత్మకూరు మండలంలోని సంతజూటూరు గ్రామంలో ఎస్సీ వర్గానికి చెందిన చాట్ల జగన్‌మోహన్ అనే వ్యక్తిపై బండిఆత్మకూరు గ్రామానికి చెందిన అగ్రవర్ణాలకు చెందిన ఇటికేల రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా అక్రమించిన పొలం విషయంలో కులం పేరుతో తిట్టడమే కాకుండా బాధితుడిపై హత్యయత్నం చేయడం దారుణమని ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నందవరం శ్రీనివాసులు అవేదన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న జగన్‌మోహన్‌ను సోమవారం శ్రీనివాసులు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాటా ్లడుతూ బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామానికి చెందిన ఎస్సీ మాల సామాజికవర్గానికి చెందిన జగన్‌మోహన్ వారసత్వ హక్కులు కలిగిన 2.30 ఎకరాల పొలాన్ని అక్రమంగా అక్రమించిన అగ్రవర్ణ సామాజిక వరా ్గనికి చెందిన ఇటికెల రామచంద్రారెడ్డి జగన్‌మోహన్‌పై దాడిచేసి హత్యయత్నం చేయడం జరిగింది. ఈవిషయంలో పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే టిక్కెట్ కోసం బాబు దిష్టి బొమ్మ దగ్ధం

- నేను తలచుకుంటే గల్లీ .. గల్లీనా ... జగన్ బొమ్మలను తగుల బెడతా..!
- టీడీపీ నాయకురాలు కోట్ల కవితమ్మ



**కోడుమూరు,ఆగష్టు 7, ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌కు టిక్కెట్ రాదని తెలుసుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర మెప్పు పొంది సీటును పదిలం చేసుకునే ప్రయత్నంలో భాగంగా తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మను దగ్ధం చేయించారని కోడుమూరు తెలుగుదేశం పార్టీ నాయకురాలు కోట్ల కవితమ్మ ఆరోపించారు. ఎమ్మెల్యే చర్యలను నిరసిస్తూ సోమవారం కోడుమూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీటు కోసం ఎమ్మెల్యే చేస్తున్న రాజకీయాల్లాగా తాను సీనులోకి దిగితే గల్లీ .. గల్లీనా... జగన్ బొమ్మలను తగులబెడతానని హెచ్చరించారు. తెలుగు దేశం పార్టీ క్రమ శిక్షణ గల పార్టీ అని, ప్రజాస్వామ్య రీతిలోనే తామంతా నడుచుకుంటున్నామని, ఇలాంటి సంస్కృతి వైకాపాలో లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల సందర్శిస్తున్నడంతో వైకాపా నేతల గుండెల్లో రైలు పరుగెత్తుతున్నాయన్నారు. బాబు పర్యటలన్నీ ప్రజాస్వామ్య పద్ధతిలోనే సాగుతున్నాయని,ఎక్కడా కూడా అణుచిత వాఖ్యలు కానీ,రెచ్చగొట్టే ప్రసంగాలు కానీ బాబు చేయడంలేదన్నారు. ఈ పర్యటనల వల్ల వైకాపాకు వణుకు పుడుతుందని, టీడీపీకి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేక, దీనిని జీర్ణంచుకోలేని వైకాపా నేతలు బాబు పర్యటనలను అడుగడుగునా అడ్డగించే చర్యలకు దిగుతున్నారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వైకాపా నేతల కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆపార్టీకి ప్రజల బుద్ది చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రతిపక్ష పార్టీని దెబ్బతీసేందుకు వైకాపా అనేక కుట్రలకు పాల్పడుతూ అభివృద్ధి మాటను మరిచారని సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని రుణా ంధ్ర ప్రదేశ్‌గా మార్చారన్నారు. వైకాపా అసమర్థ పాలనతో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టబోతుందని వైకాపా నేతలకు తెలిసి పోయిందని, అందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆ పార్టీ నేతల సైతం తమ నేతలైన చంద్రబాబు,లోకేష్‌బాబుల పర్యటనలు సాగకుండా కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సి.బి లత, కె.యి మల్లీకార్జునగౌడ్,బి.గోపాల్‌నాయుడు,ఇ.రవీంద్రగౌడ్,ఎల్లప్పనాయుడు,తిరుమలనాయుడు,పాపారాయుడు,బడెసాగౌడ్ పాల్గొన్నారు.

## పంచాయితీల్లో ఖాళీగా ఉన్న వార్డులకు ఎన్నికలు



**కోవెలకుంట్ల,అగస్టు 7,ప్రభాతవార్త :** మండల పరిదిలోని గ్రామాల్లో ఖాళీగా ఉన్న వార్డులకు మెంబర్లు ఎన్నుకునేందుకు ఎని ్నకలు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి యంపిడిఓ రాదిక చెప్పారు.సోమవారము అయె విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్లపట్టణంలో 6వార్డు ఎన్నిక జరుగాల్సి ఉందని ఇది మహిళలకు కేటాయించమని చెప్పారు. అలాగే చిన్నకొప్పెర్ల గ్రామంలో 2వార్డుకు ఎన్నిక జరుగాలని దీనిని బిసికి కేటాయించామన్నారు.కలుగొట్లలో 9వార్డుకు ఎని ్నకల నిర్వహిస్తున్నామని ఇది బిసి మహిళకు రిజర్వు చేశామన్నారు.అలాగే సౌదరదిన్నెలో 2వార్డుకు అన్‌రిజర్వు చేశామన్నారు. ఈ వార్డులకు ఎన్నికల నిర్వహిస్తున్నాట్లు అమె చెప్పారు. ఈ నెల 8వ తేదిన న్నికల నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని చెప్పారు. నామినేషన్‌ల చివరి గడువు ఈ నెల 10వ తేదిగా నిర్ణయించామని చెప్పారు. అప్పీల్ 12వ తేదిన, డిజ్‌పోజల్ 13వ తేదిని ఉపసంహరణ 14వ తేదిన అదే రోజు పోటీల్లో ఉన్న అభ్యర్తులు తుది జాబితా ప్రకటన చేస్తామన్నారు. పోలింగు 19వ తేదిని అదే రోజు కౌటింగు ఏర్పాటు చేసి విజయం సాదించిన అభ్యరన్థులను ప్రకటిస్తామన్నారు.

## ఆదోనిలో ఆరోగ్యశ్రీసేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే

- మెరుగైన సేవలు అందించాలి ; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి





**ఆదోనిలీగల్, ఆగస్టు07, ప్రభాతవార్త ;** చాలా సంవత్సరాలు ఎదురుచూస్తున్న ఆదోని ప్రజల ఆశ ఎట్టకేలకు నెరవేరిందని, పట్టణంలో ఎస్‌కేడీ కాలనీలో ఉన్న మధు ఆస్పత్రిలో సోమవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించారు. ఆస్పత్రి అధినేత గుర్రెడ్డి తనయుడు డాక్టర్ మనోజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. డివిజన్ ప్రాంత ప్రజలకు ఇదొక గొప్ప వరమన్నారు. ఇకపై కర్నూలుకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆస్పత్రి అధినేత డాక్టర్ మనోజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. తమ ఆస్పత్రిలో పాలిట్రామా, ఆర్థోఫెడిక్, ఇయచ్‌ఎస్ ద్వారా మోకాళ్ల మార్పిడి, జనరల్ మరియు ల్యాప్రోస్కోపీ సర్జన్, గైనకాలజీ, ఈయన్‌టీ ఈహెచ్‌ఎస్, ఆరోగ్యశ్రీ మొదలగు వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు తగిన రాయితీలు కూడా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి యజమాని గుర్రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ శాంత, ఫర్టిలైజర్ అశోకానందరెడ్డి, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం - కేసు నమోదు

**బేతంచెర్ల,ఆగస్టు7,ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన శంకరమ్మ అనే వివాహిత అదృశ్యమైనట్లు భర్త వెంకటసుబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ సోమవారం తెలిపారు.సంజీవనగర్‌కు చెందిన శంకరమ్మకు పాణ్యం మండలం కందికాయపల్లె గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్యతో వివాహమైంది.వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు.పుట్టింటికి వచ్చిన శంకరమ్మ ఈనెల 3వ తేదిన ఇంటి నుండి బయటకువెళ్లి తిరిగి రాలేదని భర్త ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.